క్లుప్తంగా

'రాష్ట్రంలో దుర్మార్గపు పాలన'



మోపాల్(నిజామాబాద్‌రూరల్): కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో దుర్మార్గపు పాలన సాగుతోందని మాజీ ఎమ్మెల్సీ భూపతిరెడ్డి విమర్శించారు. గురువారం మండల కేంద్రంలో హాత్ సే హాత్ జోడో కార్యక్రమం సందర్భంగా కాంగ్రెస్ జెండా ఎగురవేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం భూపతిరెడ్డి మాట్లాడుతూ.. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ రాసిన రాజ్యాంగం వల్లే సీఎం కేసీఆర్ ముఖ్యమంత్రి పదవిలో ఉన్నాడని గుర్తు చేశారు. ప్రభుత్వంపై అన్నివర్గాల ప్రజల్లో వ్యతిరేకత ఉందని, రాబోయే ఎన్నికల్లో గుణపాఠం చెప్పడం ఖాయమన్నారు.

వసంతి పంచమి వేడుకలు



నిజామాబాద్ సిటీ: నిజామాబాద్ రూరల్ మండలం సారంగపూర్ గ్రామ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గురువారం వసంత పంచమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాఠశాల హెచ్‌ఎం సత్యనారాయణ, ప్రైమరీ పాఠశాల హెచ్‌ఎం జయలతలు సరస్వతి విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాలల ఉపాధ్యాయులు, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

బస్టాండ్ ప్రారంభం



జక్రాన్‌పల్లి: పుప్పాలపల్లిలో నేతాజీ యువ అసోసియేషన్ అందించిన రూ.లక్ష సహాయంతో బస్టాండ్‌ను నిర్మించారు. గ్రామంలో నూతనంగా నిర్మించిన బస్టాండ్‌ను ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రామారావు గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రయాణికుల సౌకర్యార్థం నేతాజీ యువ అసోసియేషన్ సభ్యులు ముందుకు వచ్చి బస్టాండ్‌ను నిర్మించడం అభినందనీయమన్నారు. సర్పంచ్ దావుల పోసాని సంతోష్, ఎంపీటీసీ సభ్యురాలు అంకం లక్ష్మీ ప్రకాశ్, బీఆర్ఎస్ నాయకులు వసంత్‌రెడ్డి, రమణారెడ్డి పాల్గొన్నారు.

వేంకటేశ్వర స్వామి రథోత్సవం



జక్రాన్‌పల్లి: పడకల్‌లో గురువారం భూనీలా సమేత శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర స్వామి రథోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. వేద పండితులు రాకేష్ శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. గ్రామ కమిటీ, ఆలయ కమిటీ సంయుక్తంగా అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ భూపతిరెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పుప్పాల శ్రీనివాస్, ఎంపీటీసీ సభ్యుడు గంగారెడ్డి, ఉపసర్పంచ్ రిత్విక్, గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షుడు నితిన్‌రెడ్డి,ఉపాధ్యక్షుడు పసుల రవి, ఆలయ కమిటీ అధ్యక్షుడు రవిగౌడ్ పాల్గొన్నారు.

అంబేడ్కర్ విగ్రహావిష్కరణ



మోపాల్: నగర శివారులోని బోర్గాంలో పాత గ్రామ పంచాయతీ ఎదుట గురువారం రాత్రి షెడ్యూల్ కులాలు, స్వశక్తి యూత్, భారతీయ సంవిధాన్ ప్రచారక్ దళ్ ఆధ్వర్యంలో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహ ఆవిష్కరణ నిర్వహించారు. వక్తలు ప్రసంగించారు. వేదికపై అభివాదం చేశారు. టపాకాయలు కాల్చి సంబరాలు చేసుకున్నారు. ప్రజా, దళిత సంఘాల ప్రతినిధులు చిలుక శ్రీనివాస్, కావేటి శ్రీనివాస్ రావు, అప్పాల ప్రసాద్, వినోద్ కుమార్, రాజశేఖర్ రెడ్డి, ఎనగందుల మురళి, తదితరులు పాల్గొన్నారు.

హరిహరుల కల్యాణ వేడుకలు

డిచ్‌పల్లి: బర్ధిపూర్‌లోని శ్రీహరిహర క్షేత్ర ఆలయ దశమ వార్షికోత్సవంలో భాగంగా గురువారం శ్రీహరిహరుల కల్యాణ మహోత్సవం కన్నుల పండువగా నిర్వహించారు. ఆలయ ప్రధానార్చకులు రాహుల్ ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు. ఉత్సవ విగ్రహాలను గ్రామ ప్రధాన వీధుల్లో ఊరేగింపు చేశారు.

రెపరెపలాడిన మువ్వన్నెల జెండా

గణతంత్ర వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. అర్బన్, రూరల్ నియోజవర్గాల పరిధిలోని పాఠశాలలతో పాటు ప్రభుత్వ కార్యాలయాల్లో, పలు రాజకీయ పార్టీల కార్యాలయాల్లో జాతీయ జెండాలను ఎగురవేసి జెండాకు వందనం చేశారు. ఈ సందర్భంగా పాఠశాలల్లో వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. స్వాతంత్య్ర సమరయోధులను స్మరించుకున్నారు. వేడుకల సందర్భంగా నిర్వహించిన ఆటల పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. మిఠాయిలు పంచి పెట్టారు. జాతీయ జెండాలతో ర్యాలీలు నిర్వహించారు. సాక్షి నెట్‌వర్క్



నగరంలోని విశ్వోదయ హైస్కూల్లో స్వాతంత్య్ర సమరయోధుల వేషధారణలో చిన్నారులు



విజయ్ హైస్కూల్ విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న కలెక్టర్ నారాయణరెడ్డి, సీపీ నాగరాజు



జీజీహెచ్‌లో ..సూపరింటెండెంట్ ప్రతిమారాజ్



తెయులో .. వీసీ రవీందర్



ఇందల్వాయిలో..అధికారులు, ప్రజాప్రతినిధులు



టీఎన్‌జీవో కార్యాలయంలో ..అధ్యక్షుడు అలుక కిషన్



సిరికొండ తహసీల్ కార్యాలయంలో..



బాలల న్యాయమండలిలో..



న్యాయవాద పరిషత్ కార్యాలయంలో ..



డిచ్‌పల్లి తహసీల్ కార్యాలయంలో..



రెవెన్యూ అసోసియేషన్ ఆధ్వర్యంలో..



కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ..



ఝాన్సీలక్ష్మీబాయి వేషధారణలో చిన్నారులు



జిల్లా అటవీ శాఖ కార్యాలయంలో..డీఎఫ్‌వో వికాస్



పాల్దా సొసైటీలో .. సొసైటీ చైర్మన్ జితేందర్



నగరంలోని శివపార్వతి యూత్ ఆధ్వర్యంలో..



బోర్గాం(పి) సొసైటీ వద్ద ..



టీఎస్ఎస్‌పీ ఏడో బెటాలియన్‌లో ..



డిచ్‌పల్లిలోని నిజామాబాద్ సాక్షి యూనిట్‌లో..



భారత స్వాభిమాన్ ట్రస్ట్ ఇందూర్ కార్యాలయంలో..



మోపాల్ ఎంపీపీ కార్యాలయంలో ..



ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఉచితంగా నోటు పుస్తకాలు అందిస్తున్న అధికారులు



వెంకటాపూర్‌లో విజేతలకు బహుమతులు



సిరికొండ గిరిజన ఆశ్రమ పాఠశాల విద్యార్థులు



నగరంలోని సన్‌రైజ్ ఆస్పత్రి వద్ద.. బీజేపీ నేత ధన్‌పాల్ సూర్యనారాయణ గుప్తా



ఐడీసీఎంఎస్ కార్యాలయంలో..



రిటైర్డ్ ఎంప్లాయీస్ భవనంలో ..



సీపీ ఆఫీసులో.. సీపీ నాగరాజు, డీసీపీ అరవింద్



వైఎస్ఆర్ అభిమానుల ఆధ్వర్యంలో ..



నగరంలోని రాజీవ్ సంఘం ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ పుస్తకావిష్కరణ చేస్తున్న జెడ్పీ చైర్మన్



కన్స్యూమర్ సేల్స్ ప్రొఫెషనల్ సొసైటీ ఇందూర్ కార్యాలయం వద్ద..సొసైటీ అధ్యక్షుడు శివకుమార్



నగరంలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్న నిశిత కళాశాల విద్యార్థులు



స్నేహ సొసైటీలో బహుమతుల అందజేత

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	58,200	వెండి (కిలో)	71,000
22 క్యారెట్స్	53,650	- నిజామాబాద్ బిజినెస్	

కూరగాయల ధరలు (రూ.)


	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	6	10	క్యాప్సికం	30	50
బెండకాయ	60	80	గాజరుగడ్డ	25	40
జీరకాయ	50	70	పచ్చిమిర్చి	35	50
దొండకాయ	30	50	దోసకాయ	30	50
బీర్నీసుకాయ	30	50	ఆలుగడ్డ	20	40
కాకరకాయ	30	50	గోబిగడ్డ	10	20
వంకాయ	35	50	గోబిపువ్వు	15	30
పాలకూర	20	40	బీట్‌రూట్	20	40
మెంతికూర	40	60	గోరు చిక్కుడు	40	60
కొత్తిమీర	30	50	చిక్కుడుకాయ	40	60
పుదీనా	40	60			

- ఇందూరు

మాంసం ధరలు (రూ.)

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్స్‌డ్	220
		లైవ్	180
స్కిన్‌లెస్	260	మటన్	750

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏపియన్)
స్క్రీన్-1-వీరసింహారెడ్డి- 1.20, 4.25, 7.30, 10.40
స్క్రీన్-2-వారసుడు- 1.10, 7.30, 10.40
స్క్రీన్-3- వాల్తేరు వీరయ్య -10.30, 1.30, 4.30, 7.30, 10.30
పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)
స్క్రీన్-1 -వాల్తేరు వీరయ్య -12.30, 3.10 7.10, 10.30
స్క్రీన్-2 -వాల్తేరు వీరయ్య-11.10, 9.30 వారసుడు-2.30, 6.00
స్క్రీన్-3 -వారసుడు- 11.40 - వీరసింహారెడ్డి -3.10, 6.40, 10.10
స్క్రీన్-4- వీరసింహారెడ్డి -11.10 పుష్ ఇన్ బో(ఇంగ్లీష్) -2.40, 8.25 వాల్తేరు వీరయ్య-5.05; వారసుడు -10.50
దేవి వీరసింహారెడ్డి
నటరాజ్ ధమాకా
లలితామహల్ వాల్తేరు వీరయ్య
శ్రీదేవి 50-50 (హిందీ)
విజయ్ వారసుడు

కుమారుడి జ్ఞాపకార్థం విగ్రహం ఏర్పాటు

డిచ్‌పల్లి: ఖిల్లా డిచ్‌పల్లి గ్రామానికి చెందిన విద్యార్థి ఆసది రఘువీర్ జ్ఞాపకార్థం తల్లిదండ్రులు ఆసది సావిత్రి, రమేష్‌లు గురువారం వసంతి పంచమి పర్వదినం పురస్కరించుకుని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సరస్వతి దేవి విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. రఘువీర్ గ్రామంలోని ఉన్నత పాఠశాలలో పదోతరగతి వరకు చదువుకున్నాడు. దివ్యాంగుడైన రఘువీర్ 2021లో అనారోగ్యంతో మృతి చెందాడు. విగ్రహాన్ని రఘువీర్ సోదరి కట్టా రమ్య, బావ రవీందర్ చేతుల మీదుగా గురువారం ప్రారంభించారు.



విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న రఘువీర్ అక్క రమ్య, బావ రవీందర్

బుల్లెట్ సౌండ్ లొల్లి.. ఇద్దరిపై కేసు నమోదు

ఖలీల్‌వాడి: గణతంత్ర వేడుకల్లో భాగంగా ర్యాలీ తీసే సమయంలో బుల్లెట్ బైక్ సౌండ్ పొల్యూషన్ చేయడంతో ఇరువురి మధ్య వివాదం జరిగింది. ఈ ఘటనలో ఇద్దరిపై కేసు నమోదైంది. వివరాలు..నగరంలోని ఆజాంకాలనీకి చెందిన ముబాసిర్ గణతంత్ర వేడుకల్లో భాగంగా బుల్లెట్ బైక్‌తో తన స్నేహితులతో కలిసి ర్యాలీ తీయడానికి సిద్ధమయ్యారు. మహ్మద్ ఇద్రీస్ ఇంటి ముందు అందరూ బుల్లెట్‌తో సౌండ్ చేస్తుండటంతో మా అమ్మకు హార్ట్ ప్రాబ్లం ఉందని, సౌండ్ చేయవద్దని ఇద్రీస్ చెప్పారు. దీంతో ముబాసిర్ తన స్నేహితులతో కలిసి కొంత దూరం వెళ్లి అదే విధంగా సౌండ్ పొల్యూషన్ చేయడంతో గొడవ జరిగింది. ఈ విషయంలో పరస్పరం ఇద్దరూ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసుకున్నారు. ఈ విషయమై ఎస్సై పూర్ణేశ్వర్‌ను వివరణ కోరగా...ఇరువురి పై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.